120 వ సంచిక ఆవిష్కరణ చేసారు.

శ్రీకాకుళం జిల్లా లో Ch. ఉమామహేశ్వర రావు గారి ఆధ్వర్యం లో స్వేచ్ఛాలోచన పత్రిక 120 వ సంచిక ఆవిష్కరణ సభలో ఆయన మాట్లాడుతూ స్వేచ్ఛాలోచన పత్రిక సందిగ్ధావస్థలో ఉన్నవారికి ఆలోచింప చేసేదిగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

నెల్లూరులో స్వేచ్ఛాలోచన పత్రిక 120 వ సంచిక ఆవిష్కరణ సభలో వివిధ సంఘాల వారు పాల్గొన్నారు. అధ్యక్షత వహించిన రావిపాళెం రఘు గారు మొదటి కాలం నుండి పత్రికల్లో వచ్చిన నాస్తిక భావాలను ప్రస్తావించారు. స్వేచ్ఛాలోచన పత్రిక ఆశయాన్ని, పదేళ్ళ ప్రచార ప్రయాణాన్ని అందులో సాధక బాధకాలను జిల్లా కన్వీనర్ వి.వి.యస్ మూర్తి వివరించారు. అనంతరం పత్రిక ఆవిష్కరణ చేసారు

~~2016 అక్టోబరు 2: గాంధీ జయంతి సందర్భంగా విశాఖ జిల్లాలో స్వేచ్ఛాలోచన పత్రిక 120 వ సంచికను డా॥ భానుప్రసాద్ గారి నేతృత్వంలో ఆవిష్కరించారు~~

అక్టోబరు 14 వ తేది విజయనగరం లో గురజాడ గ్రంథాలయంలో వి. కృష్ణప్రసాద్ గారి ఆధ్వర్యంలో జరిగిన సభలో J.V.V రాష్ట్ర అధ్యక్షులు యం.వి. ఆర్ కృష్ణాజీ గారు అతిథిగా మాట్లాడుతూ జ్ఞానాన్ని పెంపొందించడానికి పత్రికలు కీలక పాత్ర పోషించాల్సిన అవసరాన్ని గుర్తు చేసారు. తదుపరి స్వేచ్ఛాలోచన పత్రిక 120 వ సంచిక ఆవిష్కరణ చేసారు.

2016 నవంబరు 19 & 20 తేదీలు: విశాఖపట్నం ఉక్కునగరంలో మానవవాద అధ్యయన తరగతులను నిర్వహించారు. "నాస్తిక, హేతువాద, నవ్యమానవవాదం" అనే అంశం పై బి. సాంబశివరావు గారు బోధించారు. మత ఫాసిజం ప్రమాదాల గురించి మానవ హక్కుల వేదిక ప్రధాన కార్యదర్శి వి. యస్. కృష్ణ ప్రసంగించారు. నెల్లూరు జిల్లా కన్వీనరు వి.వి. యస్ మూర్తి సైన్సు మతం అనే అంశం పై మాట్లాడారు.

2017 ఫిబ్రవరి 3 వ తేది: మానవ వికాస వేదిక శ్రేయోభిలాషి, కరుడుగట్టిన నాస్తికుడు విజయనగరం జిల్లా పార్వతీపురం గ్రామ మున్సబు యాళ్ళ సూర్యనారాయణ గారు ఫిబ్రవరి 2న మరణించగా ఆయన మృతదేహాన్ని నాస్తిక, మానవ వికాస వేదిక మరియు ఇతర సంఘాల నాయకుల సమక్షం లో ఆంధ్రా మెడికల్ కాలేజీకి అప్పగించారు. తరువాత అందరూ ఆయనతో తమ పరిచయాల జ్ఞాపకాలను వెల్లడించి సంతాపాన్ని ప్రకటించారు.

2017 ఏప్రిల్ 9 తేది: మానవ వికాస వేదిక విశాఖ జిల్లా ఆధ్వర్యం లో ఉద్యమ కుటుంబాల సమ్మేళనం జరిగింది. ఆట పాటలలో కుటుంబ సభ్యులను ఉత్సాహ భరితుల్ని చేస్తూ ఆనందంగా ఆరోజు గడిపారు. ప్రతి 3 నెలలకొకసారి ఇటువంటి కుటుంబ సమ్మేళనాలు ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు.